www.prajasakti.com
# ప్రజాశక్తి
మంగళవారం 26 డిసెంబర్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



## పేదలకు దుస్తులు పంపిణీ

**ప్రజాశక్తి-కందుకూరు**
కందుకూరు పట్టణంలో క్రిస్మస్ పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని గోనుగుంట వెంకటేశ్వర్లు (తిమోతి) ఆహ్వానం మేరకు వారి ఇంటి వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. క్రిస్మస్ పండగ సందర్భంగా గోనుగుంట వెంకటేశ్వర్లు (తిమోతి) ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు, పండ్ల పంపిణీ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ గోనుగుంట వెంకటేశ్వర్లు (తిమోతి) ప్రతి సంవత్సరం క్రిస్మస్ పండగ సందర్భంగా పేదలకు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు.

దుస్తులు పంపిణీ చేస్తున్న ఇంటూరి

# టిడిపిలో టికెట్స్ టెన్షన్..టెన్షన్..!

- కోవూరుకు సుమంత్‌రెడ్డి పరిశీలన
- కావలి బరిలో 'కావ్య'కి సానుకూలత
- మారుతోన్న సమీకరణలు
- జిల్లా ముఖ్యనేతలతో బాబు భేటి తర్వాతే నిర్ణయం

**అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీలో టికెట్స్ టెన్షన్ తారా స్థాయికి చేరింది. గెలుపు గుర్రాల కోసం ఆపార్టీ అధినేత అన్వేషిస్తున్నారు. ఇప్పటి వరకు పార్టీలో కీలకంగా ఉన్నప్పటికీ గెలిచే అభ్యర్థుల కోసం కసరత్తు చేస్తున్నారు. జిల్లాలోని ఎంపి, ఎనిమది అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించాలని ఆపార్టీ భావిస్తుంది. గెలుపు అవకాశాలున్నాయని ఆపార్టీ నేతలు చెబుతున్నారు. ఇదే సమయంలో ఆర్థిక, అంగ బలం ఉన్న నేతలను బరిలో దింపేలా చేస్తున్నారు. కొన్ని టికెట్ విషయంలో క్లారిటీ వచ్చినప్పటికీ అనేక చోట్ల ఉత్కంఠ నెలకొంది. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, లోకేష్‌తో జిల్లా నేతల సమావేశం అనంతరం ప్రకటన వెలువడే అవకాశం ఉంది. టిడిపి నేతల్లో టికెట్స్ గుబులు నెలకొంది.**

వ నా జీ

**ప్రజాశక్తి-నెల్లూరు**
**ప్రతినిధి** తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతోంది. జిల్లాలోని ఎంపి, ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థుల వేటలో ఉంది. ఇదే సమయంలో బిజెపి, జనసేన పొత్తు అంశం కూడా ఆచీతూచీ అడుగులేస్తుంది. వైసిపి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందనే ప్రచారం సాగుతోన్న నేపథ్యంలో బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపాలని ఆపార్టీ ప్రయత్నాలు చేస్తుంది. ఇప్పటికే అన్ని సర్వే నివేదికలు తీసుకున్న టిడిపి అధిష్టానం గెలుపు గుర్రాల కోసం చూస్తుంది. ఫిబ్రవరిలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందన్న నేపథ్యంలో ముందుగానే అభ్యర్థులను ప్రకటన చేసేలా కనిపిస్తోంది. గతంలోచంద్రబాబు నాయుడు నామినేషన్లు ముందు రోజు వరకు అభ్యర్థులను ఫైనల్ చేసే పరిస్థితి లేదు. ఇప్పుడు అలా కాకుండా ముందుగానే అభ్యర్థులను ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. టిడిపికి అనుకూల మైన పరిస్థితులున్నాయని ఆపార్టీ నేతలు భావిస్తున్నా అభ్యర్థుల ఎంపికలో నేతలు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికే నెల్లూరు సిటీ నుంచి మంత్రి పి.నారాయణ పేరు దాదాపు ఖరారైనట్లు తెలిసింది. నెల్లూరు రూరల్ నుంచి ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రచారంలో ఉన్నారు. సీనియర్ నేత, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సర్వేపల్లి నుంచి బరి ఉండనున్నారు. ఇంటింటికి తిరుగుతూ గెలిపించాలని కుటుంబ సభ్యులు ప్రచారం చేస్తున్నారు. అత్మకూరు విషయంలో సందిగ్ధత నెలకొంది. ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు నుంచి కాకుండా తన సిట్టింగ్ స్థానం వెంకటగిరి ఇవ్వాలని పట్టుపడుతున్నట్లు తెలుస్తోంది. అధినేత ఆత్మకూరు నుంచి పోటీచేయాలని కోరినట్లు తెలిసింది. ఒక వేళ వెంకటగిరి పంపితే అక్కడ కురుగుండ్ల రామకృష్ణ పరిస్థితి ఏమిటనే ప్రశ్న. కావలి టికెట్ దాదాపు కావ్య కృష్ణారెడ్డికి ఖరారు చేసినట్లు ప్రచారం సాగుతోంది. నాలుగేళ్ల నుంచి పార్టీని అంటిపెట్టుకున్న ఎం. సుబ్బానాయుడు పరిస్థితి ఏమిటని అక్కడ నేతలంటున్నారు. ఉదయగిరి టికెట్ విషయం ఫైనల్ అయిన తరువాత కావ్య కృష్ణారెడ్డిని ఫైనల్ చేస్తారని తెలుస్తోంది. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర నిర్ణయం ప్రకారం ఇక్కడ అభ్యర్థులను ప్రకటిస్తారని తెలుస్తోంది. ఉదయగిరి టికెట్‌ను మాజీ ఎంఎల్ఎ బొల్లినేని రామరావు కోరుతున్నారు. ఇక్కడ నుంచి ఎన్ఆర్ఐ కాకర్ల సురేష్ కొద్ది రోజులుగా పనిచేస్తున్నారు. ఇక్కడ టికెట్ విషయంలో నువ్వా నేనా అన్నట్లు పరిస్థితి ఉంది. కావ్య కృష్ణారెడ్డిని కావలి నుంచి ఉదయగిరికి పంపితే, కావలి నుంచి సురేష్, సుబ్బానాయుడు పేర్లు ముందుకు వస్తాయని తెలుస్తోంది. యువనేత నారా లోకేష్, బీద రవిచంద్ర నిర్ణయమే కీలకం కానున్నట్లు సమాచారం. మాజీ ఎంఎల్ఎ పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఈ దఫా తన కుమారుడు దినేష్‌రెడ్డిని రంగంలోకి దింపాలని ప్రయత్నాలు చేస్తున్నారు. కొద్ది రోజులుగా దినేష్‌రెడ్డి ఇక్కడ పనిచేస్తున్నారు. నారా లోకేష్ యువగళం సమయంలోను పనిచేశారు. టిడిపి నిర్వహించిన సర్వేలో దినేష్‌రెడ్డికి విజయాకాశాలు తక్కువగా ఉన్నాయని తెలిసినట్లు సమాచారం. దీంతో ఆపార్టీ అదిష్టానం కొత్త అభ్యర్ధి వేటలో పడింది. కాంగ్రెస్‌నేత మాజీ డిసిఎంఎస్ ఛైర్మన్ సుమంత్‌రెడ్డి పేరు ముందుకొచ్చింది. వ్యాపారాల్లో ఉన్న ఆయనతో టిడిపి నేతలు ఇప్పటికే సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తోంది. ఇక్కడ నుంచి సుమంత్‌రెడ్డి వస్తే పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పరిస్థితి ఏమిటనే ప్రశ్న వస్తుంది. కందుకూరు టికెట్ విషయం కూడా కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. ఇంటూరు నాగేశ్వరరావుకు ఆపార్టీ అధినేత నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చినట్లు సమాచారం. నెల్లూరు నగరం, నెల్లూరు రూరల్; సర్వేపల్లి, కందుకూరు టికెట్ విషయం దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. కావలి, ఉదయగిరి, ఆత్మకూరు, కోవూరు నియోజకవర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. త్వరలో జిల్లా నేతలతో భేటి కానున్నట్లు తెలిసింది. బాబు నిర్ణయం తరువాత టిడిపి అభ్యర్థుల పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కమిషనర్

## నేటి నుంచి 'ఆడుదాం ఆంధ్రా' ఆటల పోటీలు

**ప్రజాశక్తి-నెల్లూరు**
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 'ఆడుదాం..ఆంధ్రా' ఆటల పోటీల నిర్వహణకు నగరంలోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో ఏర్పాట్లు సర్వం పూర్తయ్యాయి. నేటి నుంచి ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో ప్రభుత్వం నిర్వహించనున్న క్రీడా పోటీలకు జిల్లా వ్యాప్తంగా క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకునేందుకు పేర్ల నమోదు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఏసి స్టేడియంలో క్రీడా పోటీలకు సంబంధించిన ఏర్పాట్లను కమిషనర్ వికాస్ మర్మత్ పరిశీలించారు. అనంతరం ఆయన అధికారులనుద్దేశించి మాట్లాడుతూ 'ఆడుదాం ఆంధ్రా" క్రీడల పోటీలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రీడా పోటీలకు హాజరయ్యే క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వసతులు కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆడుదాం-ఆంధ్ర కార్యక్రమానికి ఈనెల 26 నుంచి శ్రీకారం చుట్టనుందన్నారు. ఇందులో భాగంగా క్రీడాకారుల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా ముందస్తుగా రెండు రోజులపాటు ప్రారంభోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 1.8 లక్షల మంది క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనేందుకు రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 333 మైదానాలను క్రీడలకు అనువుగా సిద్ధం చేసినట్లు చెప్పారు. కబడ్డీ, ఖోఖో వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ ఆటల్లో పోటీలు ఉంటాయని, విజేతలకు నగదు పురస్కారాలతో పాటు, సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేస్తామన్నారు. క్రీడాకారులు పెద్దఎత్తున ఈ ఆటల పోటీల్లో పాల్గొని మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈనెల 26 నుంచి ఫిబ్రవరి పదో తేదీ వరకు ఈ పోటీలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, టి.పి.ఆర్.ఒ ప్రసాద్, క్రీడల నిర్వహణ అధికారి యతిరాజ్, సచివాలయాల కార్యదర్శులు, మున్సిపల్ అధికారులు, క్రీడాకారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎఎస్‌పి (అడ్మిన్)కు ఆత్మీయ వీడ్కోలు

**ప్రజాశక్తి-నెల్లూరు**
జిల్లాలో 19 నెలల పాటు అడిషనల్ ఎస్‌పి (అడ్మిన్)గా ఎంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, ఉద్యోగోన్నతిపై విజిలెన్స్ ఎస్‌పిగా బాధ్యతలు చేపట్టనున్న డి.హిమవతికి జిల్లా పోలీసు యంత్రాంగం ఆత్మీయ వీడ్కోల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సోమవారం నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోల కార్యక్రమంలో ఎస్‌పి డాక్టరు కె.తిరుమలేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ అడిషనల్ ఎస్‌పి( అడ్మిన్)గా పనిచేసినన్ని రోజులు విధినిర్వహణలో ఖచ్చితత్వం, పలు కేసులకు సంబంధించి విచారణ చేసే సమయంలో ముందస్తు చర్యలు తీసుకోవడం,సమర్ధవంతంగా విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లాలో 16.05.2022 న బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి జిల్లాలో 19 నెలల పాటు విధులు నిర్వహించి ఉద్యోగోన్నతిపై విజిలెన్స్ విభాగం ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించడం సంతోషకరంగా ఉందన్నారు. విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తు పోలీసు శాఖలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం బదిలీపై వెళ్తున్న డి.హిమవతిని పోలీసు అధికారులు శాలువా కప్పి సన్మానించారు. చివరగా ఇప్పటి వరకు జిల్లా అడిషినల్ ఎస్‌పి (అడ్మిన్)గా పనిచేస్తూ, విజిలెన్స్ ఎస్‌పిగా ఉద్యోగోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న డి.హిమవతి మాట్లాతూ జిల్లాలో చాలా విషయాలు నేర్చుకున్నాని, తన విధి నిర్వహణలో సహకరించిన అందరికీ, ప్రత్యేకించి ఎస్‌పికి హదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అదే విధంగా విధి నిర్వహణ సమయంలో తనకు తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరినీ మరువలేనని సంతోషం వ్యక్తం చేశారు.చివరగా పోలీసు శాఖలో తనతో కలిసి పనిచేసిన ప్రతి ఒక్కరినీ పేరు పేరునా పలకరించి అందరినీ విడిచి వెళు తున్నందుకు విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పోలీసు శాఖకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటి బోరుకు మరమ్మతులు చేపట్టరూ..

**ప్రజాశక్తి-వలేటివారిపాలెం:** మండలంలోని కాకర్ల వారి పాలెం రామాలయం సమీపంలోని మంచి నీటి బోరు రెండువేల క్రితం మరమతులు గురైనప్పటికీ అటు పాలకులు గాని ఇటు పంచాయతీ అధికారులు గానీ పట్టించుకోవడం లేదని ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు. గ్రామంలోని ప్రధాన వీధిలోని మంచినీటి బోరు మరమ్మతులు గురవడంతో ఆ వీధివాసులు నానా ఇబ్బం దులు పడుతున్నారు. పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. మంచినీటి బోరుకు చిన్నపాటి మరమ్మతులు చేపడితే వినియోగంలోకి వస్తుందని గ్రామస్తులు చెప్తున్నారు. ప్రధాన వీధిలో ఉన్న మంచి నీటి బోరు చెడిపోయి మరమ్మతులు గురి కావడంతో తాగునీటికి నానా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మంచినీటి బోరుకు మరమ్మతులు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.


విరాళం అందజేస్తున్న దృశ్యం

## మండప నిర్మాణానికి రూ.25,111 విరాళం

**ప్రజాశక్తి-కందుకూరు**:కందుకూరు, గ్రామ దేవత శ్రీ అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం శాసనసభ్యులు మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఆరు కోట్ల రూపాయలతో ఆలయ నిర్మాణం అద్భుతంగా నిర్మితమై జీర్ణోదరణ జరిగింది. ఆలయ ముందు భాగంలో నిర్మించే అనివేటి మండపం నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయి. సోమవారం పిడికిటి మాల్యాద్రి భార్య ఇందిర రూ 25,111లు విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆలయ నిర్మాణానికి సహకరించిన వారికి కుటుంబానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నిర్మాణ కమిటీ సభ్యులు పిడికిటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

## ఇంటూరి ఇంటింటా ప్రచారం

**ప్రజాశక్తి-కందుకూరు**:
కందుకూరు పట్టణం 22 వ వార్డు సుల్తాన్ మొహిద్దినగర్ లో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి నాగేశ్వరరావు ఇంటింటికి తిరుగుతూ టిడిపి మినీ మేనిఫెస్టోను వివరిస్తూ, రాబోయే ప్రభుత్వంలో చేపట్టబోయే పథకాల ద్వారా ఒక్కొక్క కుటుంబానికి జరగబోయే లబ్ధిని అంకెల రూపంలో నాగేశ్వరరావు వివరించారు. ముఖ్యంగా కరెంట్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని, సొంత ఇల్లు, కారు ఉన్నాయని ఇంకా అనేక కారణాలు చూపించి ప్రభుత్వ పథకాలు నిలిపి వేస్తున్నారని వద్దులు, మహిళలు జగన్మోహన్ రెడ్డి పై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఒక్క ఛాన్స్ అని అడిగితే నమ్మి ఓటేశామని, ఇక జగన్మోహన్ రెడ్డిని నమ్మేదే లేదని, ఈసారి తెలుగుదేశం పార్టీకి తప్పక ఓటేస్తామని మహిళలు తెగేసి చెప్పారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన మూర్ఖుడు జగన్మోహన్ రెడ్డి అని, రాష్ట్రానికి పట్టిన దరిద్రాన్ని రాబోయే ఎన్నికల్లో ఓటు ద్వారా తొలగించుకుందామని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. వెనుకబడిన కందుకూరు నియోజకవర్గాన్ని సంపూర్తిగా అభివద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని, ఈసారి ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షులు భాస్కరుని సుధాకర్, నాయకులు రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, షేక్ షాకీర్, షేక్ కరిముల్లా, షేక్ ఆల్ భాష, పఠాన్ యస్దానిఖాన్, షేక్ నిషాద్, సయ్యద్ సర్దార్, షేక్ ఖాసింబాబు, షేక్ అహ్మద్ రసూల్, షేక్ ఖాసీం సా, నూతలపాటి కష్ణమూర్తి, నిడమనూరి సుబ్బారాయుడు, గుమ్మ శివ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కరేడులో దుస్తులు పంపిణీ

**ప్రజాశక్తి-ఉలవపాడు**
క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా మండల పరిధిలో అన్ని చర్చిలలో వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. సోమవారం కరేడు పంచాయతీ చిన్న పల్లిపాలెం లో మస్తాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్టమస్ వేడుక లకు ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కేశవరపు జాల్ రెడ్డి పాల్గొని క్రిస్మస్ కేకును కట్ చేశారు. అనంతరం ప్రార్థన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలకు చీరలు, మగవారికి దుప్పట్లు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.


దుస్తులు అందజేస్తున్న దృశ్యం

# కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

నెల్లూరులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కందుకూరులో కేక్ కట్ చేస్తున్న అంగన్‌వాడీలు

ఉలవపాడులో నిరసన తెలుపుతున్న దృశ్యం

**ప్రజాశక్తి-నెల్లూరు**: రాష్ట్ర ప్రభుత్వం పాదయాత్రలు చేసిన సమయంలో, ఎన్నికల ప్రచార సమయంలో అంగన్‌వాడీలకు చేసిన హామీలను అమలు చేయకుండా విస్మరించిందని, తమ సమస్యలపై ఇప్పటికైనా స్పందించి చేసిన హామీలను అమలు చేయాలని, లేని పక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు చేస్తున్న నిరవదిక సమ్మె సోమవారం 14వ రోజుకు చేరుకుంది. క్రిస్మస్ పండుగ రోజు అయినప్పటికీ అంగన్‌వాడీలు తమ నిరవధిక సమ్మెను యథాతథంగా కొనసాగించారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నగరంలోని విఆర్‌సి క్రీడా మైదానం నుంచి వైఎంసిఎ గ్రౌండ్ సమీపంలోని జీసస్ విగ్రహం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. అనంతరం జీసస్ విగ్రహం ఎదుట నిలిచిన ప్రత్యేక ప్రార్థనలు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా గతంలో పాదయాత్రలు చేసిన సమయంలో, అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో అంగన్‌వాడీలకు చేసిన హామీలు అమలు చేసే విధంగా మనస్సును మార్చాలంటూ కోరారు.అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె కార్యక్రమంలో భాగంగా చేస్తున్న నిరసన ప్రదర్శనలో ఐసిడిఎస్ మాజీ కో ఆర్డినేటర్, టిడిపి నాయకురాలు నందిమండలం భానుశ్రీ పాల్గొని తన సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అంగన్వాడీలపై అనుసరిస్తున్న మొండి వైఖరి విడనాడాలని, వారి కష్టాలను ప్రభుత్వం ఆలకించి సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నెల్లూరు నగర, రూరల్ కార్యదర్శులు నాగేశ్వరరావు, కిన్నెర కుమార్‌లు మాట్లాడుతూ 13 రోజుల నుంచి సమ్మె జరుగుతున్న ప్రభుత్వం దున్నపోతుపై వానపడ్డ చందంగా వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వం కవ్వింపు చర్యలు మానుకోవాలని, అంగన్వాడీల సమస్యను సత్వరమే పరిష్కరించాలని లేకుంటే ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ప్రభుత్వం నుంచి అంగన్‌వాడీల సమస్యలకు సంబంధించి ఎటువంటి పరిష్కారం లభించకపోవడం కారణంగా నేటి నుంచి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట నిరవదిక సమ్మె యధాతథంగా కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్, అంగన్వాడీ యూనియన్ నాయకులు కామాక్షమ్మ, రజిని, కల్పన, మల్లెమ్మ ,రమాదేవి, ఉష , నాగభూషణమ్మ, కుమారి, రత్నమ్మ శాంతి, హారతి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-కందుకూరు**:క్రిస్టమస్ పండగ సందర్భంగా అంగన్వాడీల రిలే నిరాహార దీక్ష శిబిరంలో ముగింపులో క్రిస్టమస్ కేకును కట్ చేయడం జరిగింది. ఆ సందర్భంగా కేశవ కుమారి మాట్లాడుతూ పండగ సందర్భంగా నైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే విధంగా జీతాలు పెంచే విధంగా ఆయన మనసుని మార్చాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ప్రాజెక్టు కమిటీ నాయకులు ఎస్ కె రహమతున్నీసా, ఎస్ సరస్వతి, కేశవ కుమారి, పద్మ, టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు. కందుకూరు మండలం వివి పాలెం మండలం యుటిఎఫ్ నాయకులు సంఘీభావం తెలియజేస్తూ అంగన్వాడీలకు మేము అండగా ఉంటామని మీ పోరాటాలు ఫలించాలని మీకు ఆర్థికంగా సహకారం అందిస్తామని తెలియజేశారు. పి. వెంకటేశ్వర్లు, బోసు బాబు, ముప్పరాజు కోటేశ్వరావు, రెండు మండలాల నాయకులు పాల్గొన్నారు. వారికి అంగన్వాడీల తరపున సరస్వతి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు ఎస్ఎ గౌస్, జీవీబీ కుమార్ పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ఉలవపాడు**: ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద అంగన్వాడీల ఆందోళన 14వ రోజు కు చేరింది. ఈ సందర్భంగా వాళ్లు ముఖ్యమంత్రి మీకు చేతులెత్తి దండం పెడతాం మా మొర ఆలకించండి మేము ఆకలితో అలమటించి పోతున్నాం మాకు ప్రాణ బిక్షపెట్టండి. ప్రస్తుతం మీరు ఇచ్చే జీతాలు మీరు పెంచిన ధరలకే సరిపోతున్నాయి. మాకు తినడానికి తిండి లేని పరిస్థితి ఏర్పడింది. క్రిస్మస్ పండుగ సందర్భంగా మీరు పండుగ కానుకగా మా జీతాలు పెంచి మాకు బతకడానికి అవకాశం కల్పించమని అంగన్వాడీలు ప్రాధేయపడ్డారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 14 రోజుల నుంచి సమ్మె చేస్తున్న ఈ ప్రభుత్వానికి దున్నపోతు మీద వర్షం కురిసిన సామెత లాగా ఉంది తప్ప స్పందించడం లేదన్నారు. ఆయన చెప్పే మహిళా సాధికారిక ఇదేనా అని ఎద్దేవా చేశారు ఇప్పటికైనా ముఖ్యమంత్రి పంతాలకు పట్టింపులకు పోకుండా అంగన్వాడీలకు కనీస వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరిక చేశారు. ఈరోజు క్రిస్టమస్ అయినందున శిబిరంలో క్రిస్టమస్ కేకు కట్ చేసి మా జీతాలు పెంచమని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు గుడ్లూరు మండల అధ్యక్షురాలు ఎస్.కె పద్మజ, సెక్టార్ లీడర్లు పద్మప్రసన్న, నాయకులు ఆర్ జ్యోతి, కె.శ్రీదేవి, కె.శైలజ, బి.వరలక్ష్మి, హెచ్ కె ఎస్ కే షా హీనా, హేమలత, వెంకటేశ్వరమ్మ, గుడ్లూరు సెక్టార్ లీడర్ డి రమాదేవి, ఉలవపాడు సిఐటియు నాయకురాలు కత్తి బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బలిజల అభ్యున్నతికి కృషి:నారాయణ

**ప్రజాశక్తి-నెల్లూరు సిటీ**:వైసిపి ప్రభుత్వంలో బలిజ సామాజిక వర్గం నిర్లక్ష్యానికి గురైందని.. టిడిపి ప్రభుత్వంలోనే బలిజ సామాజిక వర్గం అభివద్ధి చెందిందని మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు.నెల్లూరు టౌన్‌హాల్‌లో అట్టహాసంగా రాయలసీమ బలిజ మహాసభ సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ, రమాదేవి దంపతులు హాజరయ్యారు. రాయలసీమ బలిజల ఆత్మగౌరవ సభను వారు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మెరిట్ కలిగిన పేదవిద్యార్థులకు ఉపకార వేతనాలతో పాటు పలువురికి బలిజ బంధు పురస్కారాలు, ప్రతిభపురస్కారాలను అందజేశారు. ఈ క్రమంలో నారాయణ, రమాదేవి దంపతులను ప్రత్యేకంగా రాయలసీమ బలిజ మహాసభ ఆధ్వర్యంలో నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అనంతరం సభ నిర్వాహకులను నారాయణ శాలువాలు కప్పి సన్మానించారు. ఈ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నెల్లూరు జిల్లాతో పాటు అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నారాయణ మాట్లాడుతూ బలిజ, కాపుల అభ్యున్నతికి టీడీపీ హయాంలో చంద్రబాబునాయుడు పెద్దపీట వేశారన్నారు.నెల్లూరులో ప్రత్యేకంగా బలిజ భవనంతో పాటు అనుసంధానంగా ఎంతో సౌకర్యవంతంగా హాస్టల్‌ను సైతం ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. 2024 ఎన్నికల్లో అందరు తెలుగుదేశంపార్టీకి మద్దతు ఇచ్చి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు మామిడాల మధు.. రాయలసీమ బలిజ మహాసభ నిర్వాహకులు, పలువురు టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

పతకాలు సాధించిన కందుకూరు విద్యార్థులు

## కందుకూరు విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి-కందుకూరు**: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో ఈనెల 22 తేదీ నుండి 24వ తేదీ వరకు చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో జరిగిన 38వ జాతీయస్థాయి తైక్వాండో పోటీలలో 12 రాష్ట్రాల నుంచి 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ఉత్తరప్రదేశ్ ప్రథమ స్థానంలో,ఆంధ్ర ప్రదేశ్ ద్వితీయ స్థానంలో, గుజరాత్ తతీయ స్థానంలో నిలిచాయి. ఈ పోటీలలో కందుకూరుకి చెందిన 6 మంది క్రీడాకారులు మాస్టర్ ఎం.డి హఫీజ్ 7వ డాన్ బ్లాక్ బెల్ట్ ఆధ్వర్యంలో పాల్గొని వివిధ విభాగాల్లో రెండు బంగారు, నాలుగు రజత పథకాలు సాధించారని కోచ్ ఎం డి హఫీజ్ తెలిపారు. బంగారు పతకాలు సాధించినవారిలో ఎస్ డి యాసీన్, ఎస్.కె మతి, రజత పథకాలు సాధించినవారిలో ఏ మౌనిక ,సయ్యద్ అబ్దుల్ రహమాన్ , మణిదీప్, ఏ జగన్ ఉన్నారు.ఈ పోటీలలో కందుకూరు క్రీడాకారులకు శిక్షణ ఇచ్చిన కోచ్ ఎండి హఫీజ్ 7వ డాన్ ని జాతీయ తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ , గ్రాండ్ మాస్టర్ బెల్లం వెంకట రమణయ్య , జాతీయస్థాయి పోటీల టెక్నికల్ డైరెక్టర్ బి బాల మురళీకష్ణ ,6వడాన్ బ్లాక్ బెల్ట్ కే లక్ష్మీనారాయణ, 6వడాన్ బ్లాక్ బెల్ట్ పిడికిటి వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎం డి జహంగీర్ 2వ డాన్ బ్లాక్ బెల్ట్ పిల్లల తల్లిదండ్రులు అభినందించారు.

రగ్గులు అందజేస్తున్న దృశ్యం

## రగ్గులు పంపిణీ

**ప్రజాశక్తి-లింగసముద్రం :** మండలంలోని పలు గ్రామాల్లో క్రిస్మస్ పండుగను సోమవారం ఘనంగా క్రైస్తవులు జరుపుకున్నారు.గ్రామాల్లో చర్చిలను ప్రత్యేకంగా ఆలంకరించి, విద్యుత్ లైట్లు వేశారు.చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.లింగసముద్రంలోని ఎస్సీ,ఎస్టీ,బిసిలకు గూడూరు దేవమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు ఆదాయపు పన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ సురేష్‌బాబు రగ్గులను అందజేశారు.వీటిని మాజీ ఎంపిపి పూరిమిట్ల బాలకోటయ్య, మాజీ సర్పంచ్ ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు, వైసిపి నాయకులు బక్కముంతల ఓంకారం పంపిణీ చేశారు.గతేడాది ఇదే విధంగా పేదలకు 75 కుటుంబాల వారికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఎందరో విద్యార్థులను మేధావులుగా, భావితరాల పౌరులుగా తీర్చిదిద్ది ఇటీవల కాలంలో చనిపోయిన దేవమ్మ ఆమె జ్ఞాపకార్ధంగా కుమారుడు పేదలకు తన తల్లి పేరు మీద ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ఎంపిపి బాలకోటయ్య అన్నారు.కార్యక్రమంలో దేవమ్మ మేనల్లుడు రావినూతల రాజ్‌కుమార్, బల్లి శివరంజన్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఫవర్ కట్

**ప్రజాశక్తి-కందుకూరు:** కందుకూరులో ఈనెల 26 మంగళవారం కోవూరు రోడ్‌లో లైన్ వర్క్ ఉన్నందున ఉదయం 10నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయటం జరుగుతుందని టౌన్ ఎఇ టివి నరసింహం తెలిపారు. బాలరామయ్య తోట, సాయి నగర్, ఐ.స్. రావ్ నగర్, విజయ్ నగర్ కాలనీ, గాజుల కాలువ రోడ్ లోని కొంత భాగం కరెంట్ ఉండదని తెలిపారు. వినియోగ దారులు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కి సహకరించాలని కోరారు..

## కందుకూరులో క్రిస్మస్ వేడుకలు

**ప్రజాశక్తి-కందుకూరు**: క్రిస్మస్ వేడుకలు కందుకూరు పట్టణంలో సోమవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని అన్ని చర్చిలలో క్రైస్తవ సోదరులు ప్రార్థనలు నిర్వహించారు. పేద ప్రజలకు దానధర్మాలు చేయడం కనిపించింది. పలువురు రాజకీయ నాయకులు క్రిస్టమస్ శుభాకాంక్షలు క్రైస్తవులకు తెలిపారు.

## నేటినుంచి 'ఆడుదాం ఆంధ్రా'

**ప్రజాశక్తి-జలదంకి** : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పట్టణాలలో గ్రామాలలో ఉన్న క్రీడాకారులను గుర్తించి వారి ప్రతిభను రాష్ట్రస్థాయిలో గుర్తించే విధంగా చేయాలనే ముఖ్య ఉద్దేశంతో చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభమవుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మండల స్థాయిలో విజేతలకు ఉదయగిరి నియోజకవర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, నియోజకవర్గం యువనాయకులు మేకపాటి అభినవ్‌రెడ్డి మండలాల వారీగా అదనపు ప్రోత్సాహక నగదు బహుమతులు అందించనున్నారు. మండలాల వారీగా క్రికెట్ విజేతలకు మొదటి బహుమతి రూ.12,116, రెండవ బహుమతి రూ.10,116 కబడ్డీ వాలీబాల్‌ఆటలకు మొదటి బహుమతి రూ.10,116 రెండవ బహుమతి రూ.7,116, ఖోఖో ఆటకి రూ.7,116 రెండవ బహుమతి రూ.5,116 షటిల్ ఆటకి రూ.5,116 రెండవ బహుమతి రూ.3,116 ప్రత్యేక బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

## ఆర్థికసాయం కోసం ఎదురుచూపు..

**ప్రజాశక్తి-మర్రిపాడు** : ఆటపాటలతో ఆడుకుంటూ, బడికి వెళ్లి చదువుకునే వయస్సులో కిడ్నీ సమస్యతో బాధపడుతూ, చిన్నారి జనిత్ ఆర్థికసాయం కోసం ఎదురు చూస్తున్నాడు. చిన్న వయస్సులోనే కిడ్నీ వ్యాధితో పాఠశాలకు దూరం కాగా, ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ పోషణ భారంగా మారింది. అప్పు చేసి కుమారుడి వైద్యం చేయిస్తూ ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నాడు ఆ తండ్రి. మర్రిపాడు మండలంలోని కంపసముద్రం గ్రామానికి చెందిన నల్లిపోగు జనీత్ 3వ తరగతి చదువుతున్నాడు. తమ కుమారుడు అనారోగ్యంతో బాధ పడుతుండగా ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడని డాక్టర్లు చెప్పడంతో తల్లిదండ్రులు జేమ్స్ - జెరూషా ఆందోళనకు గురయ్యారు. అప్పటి నుండి తల్లిదండ్రులు ఉన్న పొలం అమ్మి చూపించారు. కూలి పని చేసుకొని కుటుంబ పోషణ జరుపుకుంటుండగా కుమారుడిని కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకునేందుకు చేతిలో చిల్లిగవ్వలేక సాయం చేసే దాతలు కోసం ఎదురు చూస్తున్నారు. దాతలు 9398629853 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## శ్రీకాళహస్తి-నడికుడి రైల్వే మార్గాన్ని పూర్తి చేయాలి

**ప్రజాశక్తి-కావలి** : శ్రీకాళహస్తి - నడికుడి రైల్వే మార్గానికి నిధులు భారీగా కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జరుగుతున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఈ ప్రాంత ఎంపిలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్లో రైల్వే మంత్రి ద్వారా నిధులు కేటాయించి త్వరగా పూర్తి చేయించాలని కోరారు. 309 నీడివి కలిగిన ఈ రైల్వే మార్గాన్ని 2011, 2012లో మంజూరు చేశారు. జాప్యం వల్ల అంచనాల వ్యయం, పెరిగి బడ్జెట్ పెరుగుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ ప్రాంతఎంపిలు నరసరావుపేట ఎంపి శ్రీకృష్ణదేవరాయలు, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి, తిరుపతి ఎంపి గురుమూర్తి, పార్లమెంటు దృష్టికి తీసుకెళ్లి మెట్ట ప్రాంతం అభివృద్ధికి కీలకమైన ఈ రైల్వే మార్గం వల్ల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ

**ప్రజాశక్తి-కందుకూరు** : కందుకూరు ఉప్పు చెరువులోని షాలేము ప్రార్ధనా మందిరంలో జీవనజ్యోతి దివ్యాంగ వికాస సేవా సమితి ఆధ్వర్యంలో వివిధ మండలాల పరిధిలోని వివిధ ప్రతిభావంతుల సమక్షంలో క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి డిసిహెచ్ మాలకొండయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా వైసీపీ పట్టణ అధ్యక్షులు ఎస్‌కె రఫీ , గోనుగుంట వెంకటేశ్వర్లు( తిమోతి) (దుప్పట్ల ప్రదాతలు) హాజరై దివ్యాంగ సేవా సమితి ప్రెసిడెంట్ చనమాల శ్రీనివాసరవు, ప్రధాన కార్యదర్శి శీలం వెంకటేష్, కోశాధికారి నూకతోటి హరిబాబు, పాస్టర్ సామ్యేల్ రాజు, విశ్వ, మైత్రేష్, నితీష్, చరణ్ తేజ ,తేజ శ్రీహరి, నూనె శీను, ఆర్‌ఎంపీ డాక్టర్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## బాధితులకు ఎంఎల్ఎ పరామర్శ

బాధితులను పరామర్శిస్తున్న ఎంఎల్ఎ

**ప్రజాశక్తి-కావలి** : ముసునూరు గ్రామంలో జరిగిన కత్తి దాడి ఘటనలో నారాయణ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులు నాగిశెట్టి శ్రీనివాసులు, మామిడాల సుధాకర్ రావు, నాగిశెట్టి పవన్‌లను ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సోమవారం పరామర్శించారు. నారాయణ హాస్పిటల్‌లో కత్తి దాడిలో గాయపడ్డ బాధితుల ఆరోగ్య రీత్యా పరిస్థితిపై వారి యోగ క్షేమాలు గురించి స్వయంగా డాక్టర్లను ఆరా తీశారు. ఆపరేషన్ జరిగిన బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వారికి ఎటువంటి ప్రాణహాని లేదని, త్వరలోనే కోలుకుంటారని, ఏ అవసరం వచ్చినా అండగా తానుంటానని ఎంఎల్ఎ బాధితుల కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. అయనవెంట మండలి. కృష్ణారావు, సుంకే.మాల్యాద్రి, వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి. శివకుమార్ రెడ్డి, చెన్ను.ప్రసాద్ రెడ్డి, మాజీ ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనిల్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో గరుడ సేవ

**ప్రజాశక్తి-బిట్రగుంట** : బోగోలు మండలం కొండపట్రగుంట గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి పున్నమి గరుడసేవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరామ్ మాలాద్రి కార్యనిర్వాహణ అధికారి అరవ రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీవారి పున్నమి గరుడసేవ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని కరోనా ఆంక్షలు మాస్కులు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

# ఆక్రమణలకు నిలయం 'ఆత్మకూరు'

- పట్టించుకోని అధికార యంత్రాంగం..
- చూసీచూడనట్టు వ్యవహరిస్తున్న పాలకవర్గం..

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**

ఆత్మకూరు పట్టణం ఆక్రమణలకు నిలయంగా మారిందని, దానికి అడ్డుకట్ట వేయకుంటే ఆత్మకూరులో ప్రభుత్వ స్థలం ఏమీ మిగలదని, స్థానిక సిపిఎం నాయకులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, గంట లక్ష్మీపతి, పట్టణ కార్యదర్శి, డేవిడ్ రాజు, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్.సంధాని పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఆత్మకూరు పట్టణంలో జరుగుతున్న అక్రమ భూకబ్జాలు, అక్రమ కట్టడాలను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంట లక్ష్మీపతి మాట్లాడుతూ గతంలో పంచాయతీ ఉన్న సమయంలో పంట కాలువలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా పొలాలకు నీరు చేరేదన్నారు. 2012లో ఆత్మకూరు మున్సిపాలిటీ కొలువుదిరిందని తెలిపారు. మున్సిపాలిటీ అయిన తర్వాత ఆక్రమణలు పెరిగాయని, వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆక్రమణలు జోరుగా సాగుతున్నాయని తెలిపారు. 90ఎకరాలు ఉన్న వాగు మొత్తం ఆక్రమణలకు గురవుతుందన్నారు. పెద్దపెద్ద బిల్డింగులు ఏర్పడుతున్నాయని, ఆ 90 ఎకరాల్లో దాదాపు 40 ఎకరాలు బూడిపోయాయని తెలిపారు. డూప్లెక్స్ నిర్మాణాలు కూడా చేపడుతున్నారని తెలిపారు. పేదవాడు చిన్న గుడిసె వేసుకుంటే మాత్రం వాటిని వెంటనే అధికారులు తొలగిస్తున్నారన్నారు. పేదవారికి ఒక న్యాయం.. పెత్తందారులకు ఇంకొక న్యాయమా అని ప్రశ్నించారు. ఇకనైనా స్థానిక ఎంఎల్ఎ ఈ అక్రమ నిర్మాణాలు జరగకుండా ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్ శాఖ వారు ఈ ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ సంధాని మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో చెరువు దగ్గర హాస్టల్ వద్ద నుండి, సోమశిల సెంటర్, మీదుగా నెల్లూరుపాలెం వరకు ఆక్రమణలకు నిలయమైందని తెలిపారు. భూ కబ్జాదారుల కళ్ళు రాత్రి పడిందంటే.. ఉదయానకల్లా కబ్జాకు గురవుతుందని, మరుసటి రోజు కబ్జాకు గురైనస్థలం కట్టడాలు కూడా జరుగుతాయన్నారు. మున్సిపల్ అధికారులు, రోడ్లు భవనాల శాఖ అధికారులు కళ్లుండి కబోదుల్లాగా వ్యవహరిస్తూ అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తూ ఉండటం చాలా బాధాకరంగా ఉందన్నారు. మున్సిపాలిటీ ఏర్పడి ఒకటిన్నర సంవత్సరమైందని ఆత్మకూరు మున్సిపాలిటీలో పూర్తి మెజారిటీగా వైసిపి అధికారంలోకి రావడం, రాష్ట్రంలో కూడా వైసిపి అధికారంలో ఉండడం ఇక్కడ మంత్రిగా మేకపాటి గౌతమ్‌రెడ్డి ఉండడం, మున్సిపాలిటీ బాగా అభివృద్ధి చెందుతుందని, మౌలిక వసతులు మెరుగుపడతాయని మెజార్టీ కౌన్సిలర్లను గెలిపించారని తెలిపారు. వారి ఆశలు ఏమైనట్లు అభివృద్ధి చెందాల్సిన ఆత్మకూరు.. అక్రమాల ఆత్మకూరుగా మారిపోయిందన్నారు. ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆయన గడపగడపకు తిరుగుతూ నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రజలకు ఏదో సేవ చేయాలని ఈ మధ్యకాలంలో తరచూ తిరుగుతున్నారని తెలిపారు. వారికి ఈ అక్రమ కట్టడాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ స్థలం అని బోర్డు పెట్టినా కూడా అక్కడ కట్టే నిర్మాణాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తన కౌన్సిలర్లే కదా, తన పార్టీ శ్రేణులే కదా,, అని ఎంఎల్ఎ చూసీ చూడనట్లు వ్యవహరిస్తే ఆత్మకూరు పట్టణంలో ప్రభుత్వ స్థలం అనేది ఏమి మిగలదని తెలిపారు. ప్రభుత్వ స్థలాలతో మున్సిపాలిటీకి ఆదాయం రావాలన్నారు. ఇక్కడ ఉండే మున్సిపాలిటీ స్థలంలో కట్టడాలు కట్టి, లీజుకు ఇచ్చినా కూడా ఎంతో ఆదాయం వస్తుందన్నారు. పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో జరిగే ఆక్రమణలు ఎంఎల్ఎ అనుమతి లేకుండా జరగదని, ఆత్మకూరు సిపిఎం అభిప్రాయపడుతుందని తెలియజేశారు. అంతేకాకుండా పట్టణ ప్రజలు కూడా అదే విషయాన్ని చర్చిస్తున్నారన్నారు. ఈ విషయంపై పోరాడేందుకు సిపిఎం తరపున సిద్ధంగా ఉన్నామన్నారు.

## మరమ్మతులు చేపట్టడం దారుణం

**ప్రజాశక్తి-కోవూరు** : కోవూరు నుంచి పాటూరు గుమ్మళ్లదిబ్బ వెళ్లే రహదారి చెరువు వద్ద ఉన్న కలుజు కోసం ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి రూ.2.45కోట్లు కలుజు నిర్మాణం కోసం సత్వరమే మంజూరు చేయించినప్పటికీ ప్రతిపక్ష టిడిపిలో జనసేనలో ఓర్వలేక సోమవారం మరమ్మతులు చేపట్టడం దారుణమైన విషయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ వ్యవసాయ సలహా మండలి సభ్యులు దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబు రెడ్డి విమర్శించారు. సోమవారం కోవూరులోని వైసిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 29న కలుజు నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టడానికి తేదీని కూడా ఎంఎల్ఎ ప్రసన్న కుమార్ రెడ్డి ఖరారు చేసినప్పటికీ ప్రజలను మభ్యపెట్టే విధంగా టిడిపి జనసేన కలుజుపై తాత్కాలిక మరమ్మతులు చేపట్టి జెండాలు నాటడం ఓర్వలేని తనమన్నారు. గత నాలుగేళ్ల నుంచి ఎంఎల్ఎ దానిపై దృష్టి సారించి వెంటనే రూ.245కోట్లతో కలుజు నిర్మించడానికి శ్రీకారం చుట్టినటు తెలిపారు. కోవూరు ఎఎంసి చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ 2004 నుండి ఎంఎల్ఎగా ఉన్న సమయంలో పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఎలాంటి అభివృద్ధి చేశారో ప్రజలకు తెలుసన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి శివుని నరసింహారెడ్డి, మండల కన్వీనర్ నలుబోలు సుబ్బారెడ్డి, సచివాలయం కన్వీనర్ కవరగిరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డులో పేర్లు నమోదు అభినందనీయం

**ప్రజాశక్తి-కావలి**

కావలి పట్టణం వెంగళరావు నగర్లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో సంయుక్త నృత్య కళానిలయం నాట్యాచారిణి గంగపట్నం లిఖిత శిష్యులు హరిణి, గాయత్రి, శివనాగేశ్వరి, దుర్గా పావని, రిషిత, రక్షితలకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ పి.శివప్రసాద్, విశ్రాంత లెక్చరర్ ఎమ్‌విఎన్ ప్రసాద్ రావు, మాజీ కౌన్సిలర్ గంధం ప్రసన్నాంజనేయులు, ప్రధానోపాధ్యాయులు నేలటూరి శివప్రసాద్ రెడ్డి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్. బెజవాడ రవికుమార్, డాక్టర్ పి.శివప్రసాద్‌లు మాట్లాడుతూ తెలంగాణ గచ్చిబౌలి స్టేడియంలో భారత్ ఆర్ట్ అకాడమీ వారి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి జరిగిన గిన్నిస్ వరల్డ్ రికార్డు బుక్ నమోదుకై 7,300మంది కూచిపూడి నృత్య కళాకారులతో "కూచిపూడి కళావైభవం మహాబృందం నాట్య ప్రదర్శన" జరిగిందని తెలిపారు. ఈ నృత్య ప్రదర్శనలో కావలి సంయుక్త నృత్య కళానిలయం నాట్యాచారిణి గంగపట్నం లిఖిత తన శిష్యులు హరిణి, దుర్గాపావని, శివనాగేశ్వరి, గాయత్రి, రిషిత, రక్షితలు పాల్గొని నృత్య ప్రదర్శన చేశారని తెలిపారు. సంయుక్త నృత్య కళానిలయం చిన్నారుల పేర్లు కూడా గిన్నిస్ వరల్డ్ రికార్డులో నమోదు కావడం సంతోషంగా ఉందని తెలిపారు. అంతరించి పోతున్న కళలను పిల్లలకు నేర్పిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. సంయుక్త నృత్య కళానిలయం చిన్నారులకు గిన్నిస్ వరల్డ్ రికార్డు కార్యక్రమంలో అవకాశం కల్పించిన భారత్ ఆర్ట్ అకాడమీకి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతూ ఉన్నామని తెలిపారు. నాట్యాచారిణి లిఖితను అభినందించారు. పిల్లలకు మంచి శిక్షణ ఇచ్చి ఎంతోపేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని తెలిపారు. పిల్లలందరికీ ఆశీస్సులు అందజేశారు. వెళ్లిన ఆరుగురు పిల్లల్లో ముగ్గురు పిల్లలు సంయుక్త సంరక్షణలో ఉన్న పిల్లలు కావడం విశేషమన్నారు. సంయుక్త సంరక్షణలో ఉన్న ముగ్గురు పిల్లలు హైదరాబాద్ వెళ్లి పైకార్యక్రమంలో పాల్గొన్న దానికి సహాయం అందజేసిన దాతలు సిద్ధార్థ మణికంఠ - రూపశ్రీ దంపతులకు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. దాతలు ఇలాంటి పిల్లలకు అండగా నిలవాలన్నారు.

## నేడు ప్రజానాట్యమండలి శిక్షణ తరగతులు

**ప్రజాశక్తి-కోవూరు** : ప్రజానాట్యమండలి శిక్షణ తరగతి 26, 27 తేదీల్లో డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి భవనంలో జరుగునని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# హామీలు అమలు చేయాల్సిందే..

ఆత్మకూరులో సమ్మె చేపడుతున్న అంగన్‌వాడీలు

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**

పాదయాత్ర సమయంలో సిఎం జగన్ మోహన్‌రెడ్డి అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిందేనని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు చేపడుతున్న సమ్మె ఉధృతంగా మారుతుంది. గత ఎన్నికల్లో సిఎం జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 14 రోజులుగా నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. సోమవారం పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ప్రభుత్వాలకు వ్యతిరేకంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ నినాదాలు చేస్తూ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు జి వి శివప్రసాద్ మాట్లాడుతూ అంగన్‌వాడీ అక్కా చెల్లెమ్మలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతానన్న ముఖ్యమంత్రి హామీ నీటిమీద రాత లాగా మారిందని ఎద్దేవా చేశారు. 2022లో సుప్రీంకోర్టు అంగన్‌వాడీలకు గ్రాడ్యుటీ అమలు చేయాలని ఇచ్చిన తీర్పు నేటికీ రాష్ట్రంలో అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా మార్చలేదని తెలియజేశారు. హెల్పర్ల ప్రమోషన్లకు ఎటువంటి నిబంధన రూపొందించలేదన్నారు. సెంటర్ల నిర్వహణకు అంగన్‌వాడీలే పెట్టుబడులు పెట్టాల్సిన పరిస్థితికి నెట్టబడ్డాయన్నారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం కోసం దశలవారీగా అనేక రకాల చేసిన ఆందోళనపై ప్రభుత్వం తీవ్ర నిర్బంధం ప్రయోగించి పోలీసులతో అవమానించిందన్నారు. ఈ నేపథ్యంలో సమస్యలు పరిష్కారం కోసం ఇవాళ నిరవధిక సమ్మెకు దిగడం జరిగిందని ఆయన అంగన్‌వాడీలకి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలన్నారు. రాష్ట్రంలో అంగన్ వాడీలు అందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలన్నారు. రిటైర్డ్ బెనిఫిట్స్ రూ.5లక్షల ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు 2017 టిఎ బిల్లులు ఇతర బకాయిలు వెంటనే ఇవ్వాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలని, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలనే డిమాండ్లతో అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె చేస్తుంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఆత్మకూరు సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ఆత్మకూరు నాగయ్య, కొండమూరి హజరత్తయ్య, అంగన్‌వాడీల హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.రాధమ్మ, సెక్టార్ లీడర్లు రమణమ్మ, జమీల, విజయమ్మ, విజయలక్ష్మి, రుతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి మద్దతు కోరిన అంగన్‌వాడీలు

**ప్రజాశక్తి-అనంతసాగరం** : అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా మంగళవారం అనంతసాగరం ఐసిడిఎస్ ప్రాజెక్టులోని అనంతసాగరం, మర్రిపాడు మండలాల్లోని అంగన్‌వాడీ సెంటర్లలో ఉండే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అంగన్‌వాడీలు పడుతున్న ఇబ్బందులు, సమస్యల గురించి వివరించి తమ సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే లబ్ధిదారులకు ఇస్తున్న సరుకులు నాణ్యత గురించి వివరించారు. అనేకమంది లబ్ధిదారులు అంగన్‌వాడీలు చేసే సమ్మె న్యాయమైందని ఆ సమ్మెకు లబ్ధిదారులు కూడా మద్దతు ఇస్తామని తెలియజేశారన్నారు. లబ్ధిదారులు చెప్పేదేమిటంటే ప్రభుత్వం పంపించే సరుకులలో నాణ్యత లోపంతో కూడిన్నవని అటుకులు ముక్కిపోయిన వాసన వస్తున్నాయని, గుడ్లు ఉడికిస్తే కుళ్లిన వాసనతో ఉన్నాయని లబ్ధిదారులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బాలింతలకు, చంటి బిడ్డలకు ఇచ్చే పౌష్టికాహార సరుకులు నాణ్యమైనవి పంపించాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. కార్యక్రమంలో సిఐటియు అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సునీత, లక్ష్మి, సుబ్బమ్మ, నూర్జహా, వసుంధర భాగ్యమ్మ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

పూలదండలు వేసి దీక్షను ప్రారంభిస్తున్న రెహనాబేగం

**ప్రజాశక్తి-కావలి రూరల్** : అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 14వ రోజుకు చేరింది. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ఆర్‌డిఒ కార్యాలయం ఎదురుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె.రెహనా బేగం పూల దండలను వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెహనాబేగం మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు 14 రోజులుగా ఆందోళన చేస్తుంటే ముఖ్యమంత్రి పరిష్కరించకపోవడం చాలా అన్యాయమన్నారు. వారి న్యాయమైన కోర్కెలను పరిష్కరించేవే అని, ప్రభుత్వానికి పెద్ద భారమైనవి ఏమి కాదని, ఎంఎల్ఎలు, మంత్రులు తక్కువ జీతాలు తీసుకొని వీరికి ఎక్కువ జీతాలు ఇస్తే బాగుంటుందని తెలియజేశారు. వారేమో లక్షల్లో జీతాలు తీసుకొని అంగన్‌వాడీలకేమో తక్కువ జీతాలు తీసుకొని పనులు చేయమని చెప్పడం దుర్మార్గమైన విషయమన్నారు. అక్కాచెల్లెళ్ల పాలన అని చెప్పుకొనే ముఖ్యమంత్రికి వారు చేసే పోరాటాలను కనపడలేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని పరిష్కరించేంత వరకు ఈ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. దీక్షలో ఎం.విజయలక్ష్మి, షేక్ మై మునిషా, డి.పెంచలమ్మ, ఎ.రజిత, ఎన్.సుజాత, కె.సుభాషిని, వై.విజయమ్మ, ఎం.ప్రభావతి, కె.శాంతి, పాల్గొనగా, కార్యక్రమంలో నాయకులు పసుపులేటి పెంచలయ్య, టి.మాల్యాద్రి, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పలుచోట్ల ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**ప్రజాశక్తి-ఉదయగిరి** : క్రిస్మస్ పండుగను నియోజకవర్గం సోదరులు ఆనందంగా జరుపుకోవాలని నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి యువ నాయకులు అభినయరెడ్డి పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గంలో ప్రారంభమైన క్రిస్మస్ పర్వదిన వేడుకల్లో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి భక్తులకు నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సమన్వయకర్త మాట్లాడుతూ పవిత్రంగా భక్తిశ్రద్ధలతో చేసే ఈ పండుగలో పాల్గొనడం ఎంతో సంతోషదాయకమన్నారు. నియోజకవర్గంలో క్రిస్మస్ పండుగను చేపట్టే ప్రతి చర్చికి కేకును స్వీట్ బాక్సులను పంపిణీ చేశామన్నారు. భక్తిశ్రద్ధలతో చేపట్టే ప్రత్యేక ప్రార్థనలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని 2024లో అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని, అలాగే నియోజకవర్గంలో తనను కూడా గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించేలా చేయాలని పాస్టర్ సుధీర్ కుమార్‌తో ప్రత్యేక ప్రార్థన చేయించారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు షేక్ గాజుల తాజుద్దీన్, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి జాషువా ప్రసాద్ రావు తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ఉదయగిరి** : క్రిస్మస్ వేడుకల్లో టిడిపి, వైసిపి నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం స్థానిక తెలుగు బాప్టిస్ట్ చర్చి వివిధ చర్చిలో క్రిస్మస్ పర్వదినాన ప్రారంభించిన ప్రత్యేక ప్రార్థనలు వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి చెంచలబాబు యాదవ్ పాల్గొని క్రిస్మస్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేసుక్రీస్తు శాంతి దూతని క్రీస్తు అహింస సిద్ధాంతం ప్రపంచ దేశాలు పాటిస్తున్నాయని ప్రతి ఒక్కరికీ ఏసుక్రీస్తు ఒక ఆదర్శమని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, పాస్టర్ సుధీర్ కుమార్, జకరయ్య, జాషువా, టిడిపి కన్వీనర్ బయన్న, గూడూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జలదంకిలో..

**ప్రజాశక్తి-జలదంకి** : మండలంలోని అన్ని గ్రామాల చర్చిలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని కొన్ని గ్రామాల ప్రధాన చర్చిలలో క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న పాలవల్లి మాలకొండారెడ్డి మాట్లాడారు. ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తమ సొంత నిధులతో ఉదయగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల గ్రామాలలోని ప్రతి చర్చిలకు తమ సహాయ సహకారంతో కేకులను అందించిన ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలోని అన్ని గ్రామాలలోని చర్చిలలో క్రిస్మస్ పండుగ సందర్భంగా కొంతమంది పిల్లలకు వేషాదరణ ధరించి మంగళ వాయిద్యాలతో, క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించారు అన్నారు. అదేవిధంగా పాటలతో, డ్యాన్సులతో నిర్వహించారన్నారు. సింగిల్‌విండో అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్క మదన్మోహన్ రెడ్డి, జలదంకి మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, సురే వెంకటశేషారెడ్డి, దేవరపల్లి మధు సూదన్ రెడ్డి, ఏగూరు పేతురు క్రైస్తవులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-మర్రిపాడు** : మండల వ్యాప్తంగా క్రైస్తవులు సోమవారం క్రిస్మస్ వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నూతన వస్త్రాలను ధరించి చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా చర్చిలను విద్యుత్ దీపాలతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. పాస్టర్లు కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాస్టర్లు యేసుక్రీస్తు జననం, బైబిల్లోని సందేశాలను వివరిస్తూ, ఆయన బోధనలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకమని అందరూ ఆచరించాలని కోరారు. కొందరు వ్యక్తులు చర్చిలలో నిరుపేదలకు బట్టలు పంపిణీ చేశారు. చర్చిలకు అధిక సంఖ్యలో భక్తులు రాగా వచ్చిన వారికి అన్నదానం నిర్వహించారు.

కావలిలో..

కావలి కపా సత్య ప్రార్ధన చర్చ్‌లో ..

**ప్రజాశక్తి-కావలి** : కావలి జెడ్.పి. బాయ్స్ హైస్కూల్, 11వ వార్డ్‌లోని జనసైనికుల ఆహ్వానము మేరకు "కృపా సత్య ప్రార్ధన మందిరం" చర్చిలో క్రైస్తవ సోదర, సోదరీమణులతో కలిసి క్రిస్మస్ వేడుకల్లో జనసేన నాయకులు, జనసైనికులతో కలిసి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ పాల్గొని పాస్టర్‌కు రూ.10వేలు అందజేశారు. ఈ సందర్భగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ ఈ క్రిస్టమస్ శుభదినాన దైవకుమారుడు యేసుక్రీస్తు స్వర్గంలో తన రాజ్యాన్ని విడిచి మన కోసం మానవుడిగా భూమిపై జన్మించారని, యేసు జీవితం మానవాళికి అధికార కాంక్ష కాదు త్యాగాన్ని బోధిస్తుందని, ఆ యేసుప్రభు ఆశీస్సులు ప్రతీ ఒక్కరికీ ఉండాలని కోరుకుంటున్నానన్నారు. కార్యక్రమంలో కావలి టౌన్ అధ్యక్షుడు పోబ్బాసాయి, 11వవార్డ్ ప్రెసిడెంట్ జ్యోతి ప్రభాకర్, మాల్యాద్రి, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆలా శ్రీనాద్, బెల్లంకొండ మస్తాన్, శరణ్, తిరుమలశెట్టి సుధీర్, కృష్ణయ్య, ప్రవీను, నవీను, శ్రీను, రాజా, సంతోష్, విక్రమ్, మల్లికార్జున్, బాబు, మహేస్వర, అజయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్** : క్రిస్మస్ వేడుకలను పట్టణంలోని పలు చర్చిలలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం 9 గంటల నుండి పట్టణంలోని చర్చిలలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెలుగు బాప్టి చర్చిలో జాన్ ప్రదీప్, క్రీస్తు సందేశాన్ని నిర్వహించారు. సెంటనరీ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ క్రీస్తు సందేశాన్ని సందేశాన్ని వినిపించారు. ఏసుక్రీస్తు పాపులను రక్షించేందుకే జన్మించారని ఆయన తెలిపిన శాంతి వచనాలను ప్రతిఒక్కరూ అనుసరించాలన్నారు. ఈ సందర్భంగా చర్చిలో క్రిస్మస్ కేకు కోసి పంచి పెట్టారు. ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



బిట్రగుంటలో

**ప్రజాశక్తి-బిట్రగుంట** : క్రైస్తవ సోదరులు అత్యంత పవిత్రతతో జరుపుకునే క్రిస్మస్ పండుగ సోమవారం కావలి నియోజకవర్గంలోని చర్చిలకు కేకులను పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ అందజేశారు. క్రైస్తవ సోదరులు ప్రతి ఒక్కరికీ సుఖసంతోషాలు కలగాలని కోరుకుంటూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లోని చర్చిలకు, క్రైస్తవ సోదరులకు కేకులను అందజేశారని తెలిపారు. యేసుక్రీస్తు దీవెనలు దైవజనులపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సంతోషంగా జీవించాలని కోరుకుంటూ క్రిస్మస్ శుభాకాంక్షలను తెలిపారు. కార్యక్రమంలో పసుపులేటి సుధాకర్, చారిటబుల్ ట్రస్ట్ కార్యనిర్వాహకులు, పసుపులేటి వెంకటేశ్వర్లు, పసుపులేటి సుధాకర్, యూత్, చర్చి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-గుడ్లూరు** : ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా క్రిస్టమస్ వేడుకలు గుడ్లూరులోని ఎంఎస్ఆర్ కాలేజీ సంఘం దగ్గర ఉన్న చర్చిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. దాతలు హరిబాబు, ఏసుబాబు ఆధ్వర్యంలో పాస్టర్ జీవన బాబు వృద్ధులు, వితంతువులకు వందమందికి పైగా దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. అనంతరం గిరిజన కాలనీలోని వారందరికీ అన్నదానం నిర్వహించారు. బాల బాలికలు నత్య ప్రదర్శనలతో కోలాహారంగా క్రిస్టమస్ వేడుకలు నిర్వహించారు.

**ప్రజాశక్తి-అనంతసాగరం** : మండలం వ్యాప్తంగా సోమవారం క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చర్చీలను విద్యుత్ అలంకరణలతో సుందరంగా చేశారు. పాస్టర్లు క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. యేసుక్రీస్తు జన్మ వృత్తాంతం, ఆయన బోధనలు అందరూ అలవర్చుకొని సుఖ సంతోషాలతో మెలగాలని కోరారు. వచ్చిన భక్తులకు చర్చ్ కమిటీ అన్నదానం నిర్వహించారు.

**ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్** : పరోపకాలం అలవాటు చేసుకోవాలని...అదే సామాజిక విలువలను పెంపొందిస్తుందని. చిన్ననాటి నుంచి నా గురువు గారైన టైటస్ నిర్మల్ కుమార్‌కు బోధించారు. ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## జర్నలిస్ట్‌కు ఆర్థికసాయం

**ప్రజాశక్తి-బిట్రగుంట**

కొండప నాయుడు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచర్ల మాధవి బోగోలు మండలం జర్నలిస్ట్ శివకుమార్‌కు ట్రస్ట్ తరపున సోమవారం ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొండప నాయుడు ట్రస్ట్ చైర్మన్ కంచర్ల మాధవి మాట్లాడుతూ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్ట్ శివకుమార్ ఇంటికే పరిమితం అయ్యాడని, వారి ట్రస్ట్ ద్వారా వారి కుటుంబానికి ఆర్థికసాయం చేయాలని, మాజీ సోమశిల డైరెక్టర్ కండ్లగుంట మధుబాబు నాయుడు తెలపడంతో శివకుమార్‌కు ట్రస్ట్ తరపున చిన్న ఆర్థిక సహాయాన్ని అందించామని తెలిపారు. కార్యక్రమంలో కొండప నాయుడు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి ఆదాలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

ఎంకి కేక్ తినిపిస్తున్న వైసిపి నాయకులు

**ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్** : ప్రపంచ మానవాళికి శాంతి సందేశాన్ని అందించిన ప్రభువైన ఏసుక్రీస్తు జన్మదినం క్రిస్మస్ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డికి తాళ్లూరి సురేష్ బాబు సోమవారం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిదంగా నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డికి క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సిహెచ్ హరిబాబు యాదవ్, దువ్వూరు భాస్కర్ రెడ్డి, పి పద్మజ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.